


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

* నామరూపాల **స్పృహ** (గురుతు) **ఉన్న** వాడు - శిష్యుడు.

నామరూపాల స్పృహ (గురుతు) **లేని** వాడు - గురువు.



* సద్గురువు --

నా కాళ్ళ మీద **పడు** అని అనరు.

నీ కాళ్ళ మీద నీవు **నిలబడు** అని అంటారు.

* శిష్యుడు :- గురువుకు **శుశ్రూషలు** చేయడం ఎలా?

గురువు :- అది **అసంభవం.** వైద్యుడే రోగికి శుశ్రూష చేయగలడే కానీ

రోగి వైద్యునికి కాదు.

గురువు శిష్యుడికి చేసేదే **నిజమైన** శుశ్రూష.

* శిష్యుడు :- **పునర్జన్మలు** అంటే?

గురువు :- జీవాత్మ... పరమాత్మ వైపుకు చేసే ప్రయాణంలో **మజిలీలు.**

* శిష్యుడు :- సృష్టి గమనం **ఎటువైపుకు**? **ఫలితం** ఏమి?

సద్గురు :- సృష్టి గమనం " **సమాధి"** వైపుకు., ఫలితం **పరమానందం.**